

శ్రీ మరిడమ్మ అమ్మవారి
జాతర మహోత్సవములు
దేవదాయ ధర్మదాయశాఖ, పెద్దాపురం - కాకినాడ జిల్లా.
ది. 05.07.2024 నుండి ది. 10.08.2024 వరకు
ది. 04.07.2024 గురువారము రాత్రి జాగరణ మహోత్సవము
డా॥ చింతపల్లి బ్రహ్మాజీ MBBS., DA.
ఫౌండర్ ట్రస్టీ మరియు ఛైర్మన్
Ch. రామమోహనరావు

# స్థల పురాణం



శ్లో॥ సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధకే।
శరణ్యే త్ర్యయంబికే దేవి నారాయణీ నమోస్తుతే॥

17వ శతాబ్ధంలో పెద్దాపురం మానోజి చెరువుకి అతి సమీపంలో గ్రామ దేవతగా **శ్రీ మరిడమ్మ అమ్మవారు** వెలిసారు. ప్రస్తుతం **శ్రీ మరిడమ్మ అమ్మవారు** ఉన్న ప్రదేశం అంతా చిట్ట అడవిగా వుండేది. ఒకసారి ఆ అడవిలో పశువుల కాపరులకు 16 ఏళ్ళయువతి కనిపించి నేను చింతపల్లి వారి ఆడపడుచుని, నేను ఈ ప్రదేశంలో ఉన్నాను అని మా వాళ్ళకి చెప్పండి అని మాయమైనది. ఈ వింతను చూసిన పశువుల కాపరులు వెను వెంటనే చింతపల్లి వారికి జరిగినదంతా చెప్పారు. అంతకు మునుపే **శ్రీ మరిడమ్మ అమ్మవారు** చింతపల్లి వారికి కలలో కనిపించి తనకు మానోజి చెరువు సమీపంలో ఆలయం నిర్మించవలసిందిగా ఆజ్ఞాపించారు. ఆ చింతపల్లి కుటుంబ సభ్యులంతా కలసి ఆ మానోజి చెరువు చుట్టు ప్రక్కల ప్రాంతంలో వెదకగా వారికి ఒక పసుపు పూసిన ఒక కర్ర గద్దె శ్రీ అమ్మవారి ప్రతిరూపంగా దర్శనమిచ్చింది. ఆ గద్దెను అక్కడే ప్రతిష్టించి తాటాకు పాక వేసి ఆనాటి నుండి నిత్య ధూప దీప నైవేద్యం చెల్లించి ఆరాధించడం ప్రారంభించారు. పూర్వ కాలములో కలరా మశూచి లాంటి వ్యాధులు ప్రబలి ఊరిలో అనేక మంది మృత్యువు బారిన పడుతుండేవారు. పెద్దాపురం పరిసర ప్రాంతాల నుండి కలరా మశూచి మహమ్మారిని పారద్రోలిన తల్లిగా ఆనాటి నుండి నేటి వరకు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ తల్లికి పూజాది కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. దేవస్థానమునకు **శ్రీ పోతురాజు స్వామివారు** క్షేత్ర పాలకుడిగా ఉన్నారు.

**శ్రీ అమ్మవారికి ఆషాఢ మాసంలో జాతర మహోత్సవములు నిర్వహించబడును.**

# శ్రీ అమ్మవారి దేవస్థానం నందు గల మూలవిరాట్, ఉత్సవమూర్తులు


మూలవిరాట్


ఉత్సవమూర్తి


శ్రీ పోతురాజుస్వామి


అభిషేకమూర్తి


పంచహారతులు


దీపాలంకరణ


శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం
దేవదాయ ధర్మదాయ శాఖ - పెద్దాపురం పట్టణం. కాకినాడ జిల్లా (ఆం.ప్ర.)
అమ్మవారి సేవలో
డా॥ చింతపల్లి బ్రహ్మాజీ
ఫౌండర్ ట్రస్టీ & ఛైర్మన్
అమ్మవారి సేవలో
శ్రీ సిహెచ్. రామమోహనరావు
సహాయ కమీషనర్ మరియు
కార్యనిర్వాహణాధికారి